క్లుప్తంగా

ఖాళీస్థలాల్లో మొక్కలు నాటాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలను నాటాలలని మండల ప్రత్యేకాధికారి రాజారాం పేర్కొన్నారు. మండలంలోని ఎండ్రియాల్, నందివాడ గ్రామాల్లో శుక్రవారం పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. డ్రెయినేజీలో మురికి తొలగించి శుభ్రం చేయాలన్నారు. ఎంపీవో సవితారెడ్డి, గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపెద్దలు ఉన్నారు.

నస్రుల్లాబాద్‌లో..



నస్రుల్లాబాద్(బాన్సువాడ): ప్రతిఒక్కరూ వనమహోత్సవంలో పాల్గొనాలని మండల ప్రత్యేకాధికారి దయానంద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఎంపీడీవో సూర్యకాంత్, జీపీ కార్యదర్శి సాయిలు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ ఎన్నికలను సక్సెస్ చేయాలి



బాన్సువాడ రూరల్ : ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 18 నుంచి 35 ఏళ్ల లోపు యువతీ, యువకులు పాల్గొని సక్సెస్ చేయాలని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు కోరారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల యువజన విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఖాలేఖ్, నార్లసురేష్, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌నాయక్, అంజిరెడ్డి, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై అప్రమత్తంగా ఉండాలి



రాజంపేట : ప్రసుత్తం కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట ఎస్సై పుష్పరాజ్ అన్నారు. శుక్రవారం రాజంపేట లో కురిసిన రాజంపేట నూతన బీసీ కాలనీ పరిధిలోని ప్రధాన రోడ్డుపై వేప చెట్టు పడిపోయింది. పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, బాలు, భాస్కర్ రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్టును తొలగించి ఇబ్బంది లేకుండా చేశారు.

ఉచిత వైద్య శిబిరం



దోమకొండ : మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో ఆయుష్ ప్రభుత్వ ఆధ్వర్యంలో శుక్రవారం వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఆయుష్ వైద్యురాలు కీర్తన మాట్లాడుతూ ఔషధాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, సిబ్బంది శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్ ఆఫీసర్ బైగ్ మహమ్మద్, శ్యాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ ఎమ్మెల్యేను కలిసిన తోట లక్ష్మీకాంతారావు



నిజాంసాగర్(జుక్కల్) : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డిని శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణఖేడ్, జుక్కల్ నియోజకవర్గాల సరిహద్దు గ్రామాలు, రోడ్ల స్థితిగతులపై చర్చించినట్లు జుక్కల్ ఎమ్మెల్యే తెలిపారు. బీదర్, బోధన్ రైల్వేలైన్ మార్గం ఏర్పాటైతే రెండు నియోజకవర్గాలు వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతాయన్నారు. రైల్వేలైన్ ఏర్పాటు కోసం ఎంపీ సురేశ్ షెట్కార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

భిక్కనూరు : మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుడు చేయూతనందించారు. ఈ సందర్భంగా తన వంతుగా రూ.17వేల విలువైన రెండు కార్డ్‌లెస్ మైక్ స్పీకర్లను స్కూల్ హెచ్‌ఎం రామచంద్రరావుకు అందజేశారు. గ్రామానికి చెందిన కామినేని శ్రీనివాసరెడ్డి అదే పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. తాను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా చేయూతను అందించాలని నిర్ణయించుకున్నారు.



మహమ్మద్‌నగర్‌లో పూజలు చేస్తున్న మహిళలు



లింగంపేట వేంకటేశ్వర కల్యాణ మండపంలో..



రాజంపేటలో శిశుమందిర్ పాఠశాలలో..

ఘనంగా వరలక్ష్మి వ్రతం

జిల్లావ్యాప్తంగా శ్రావణమాస వరలక్ష్మి వ్రతాలను శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు పసుపు బొట్టు ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. నైవేద్యాలు సమర్పించారు. అన్నదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కామారెడ్డిలోని సరస్వతి విద్యామందిర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు



బాన్సువాడలో..



మద్నూర్‌లో..



ఎల్లారెడ్డిలో..

వాజ్‌పేయి బాటలో నడవాలి



లింగంపేట బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

జిల్లావ్యాప్తంగా దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతిని బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



నస్రుల్లాబాద్‌లో..



దోమకొండలో..

అపరిచితులకు ఓటీపీలు చెప్పొద్దు



లింగంపేట(ఎల్లారెడ్డి) : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని షీటీం బృందం సభ్యులు శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. విద్యార్థినుల, మహిళలు వేధింపులకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు, 100, 1010కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు తమ ఫోన్ నంబర్, బ్యాంకు అకౌంట్ వివరాలు చెప్పవద్దన్నారు. షీటీం సభ్యులు శ్రీనివాస్, ఉమెన్స్ పీసీ సుప్రజ, కానిస్టేబుల్ శంకర్, హోంగార్డు షబ్బీర్, ప్రయాణికులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఇల్లు ముట్టడిస్తాం



రామారెడ్డి : కాంగ్రెస్ సర్కార్ ఆగస్టు 15లోపు రైతులకు 2 లక్షలలోపు రైతు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న హరీశ్‌రావు ఇంటిని ముట్టడిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు సిద్దిపేటకు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కార్యక్రమంలో నారెడ్డి మోహన్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

ప్రజాసేవకే జీవితం అంకితం

భిక్కనూరు : ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన అనంతరం మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా నిలుస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి లబ్ధిదారులు ఉన్నారు.

మాచారెడ్డి : మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లోని లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

రాజంపేట : రాజంపేట మండంలోని రాజంపేట, తలమడ్ల గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సీఎంఆర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్

దోమకొండలో..

దోమకొండ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలానికి చెందిన 25మందికి వీటిని అందజేసి మాట్లాడారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ సంజయ్‌రావ్, బీజేపీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్సీగా కోదండరాం నియామకంపై హర్షం



కామారెడ్డి టౌన్ : ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్, నాయకులు నీల నాగరాజ్, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

అన్నాభావుసాఠే అందరికీ ఆదర్శం



మద్నూర్(జుక్కల్) : అన్నాభావుసాఠే ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. అన్నాభావుసాఠే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అన్నాభావుసాఠే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నాభావుసాఠే చేసిన సేవలు మరువలేనివన్నారు. యువత చెడు అలవాట్లను వదులుకొని సన్మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సాయిలు, నాయకులు ప్రజ్ఞకుమార్, హన్మాండ్లు స్వామి, తుకారం బాలు, విఠల్‌గురుజీ తదితరులున్నారు.

రెండోరోజు కొనసాగిన ఉత్సవాలు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని రాఘవపల్లి గ్రామంలో పబ్బతి హనుమాన్ మందిరంలో చేపట్టిన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు రెండోరోజు శుక్రవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

మండలాల్లో బంద్ సంపూర్ణం



గోపాల్‌పేటలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



భిక్కనూరులో బంద్‌కు సహకరించాలని కోరుతూ..



గాంధారిలో మూసి ఉన్న దుకాణాలు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటలో శుక్రవారం బంద్ సక్సెస్ అయ్యింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా వర్తక సంఘం ఆధ్వర్యంలో గోపాల్‌పేట బంద్‌కు పిలుపునిచ్చారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలువురు యువకులు మండలకేంద్రంలో ర్యాలీ చేపట్టారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో శుక్రవారం బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా ఎస్సై అంజనేయులు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు భిక్కనూరు పట్టణ బంద్

భిక్కనూరు : హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శనివారం పట్టణ బందుకు పిలుపునిచ్చినట్లు హిందూ ఐక్యవేదిక, రామదండు ప్రతినిధులు తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. వాణిజ్య వ్యాపార సంస్థలు బందులో స్వ చ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ ప్రైవే టు విద్యాసంస్థలు మూసివేయాలని తెలిపారు.

రామారెడ్డి (ఎల్లారెడ్డి) : రామారెడ్డి మండల బంద్‌కు హిందూ ఐక్యవేదిక పిలుపునిచ్చారు. రామారెడ్డి మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.

అసైన్డ్ పట్టాలకు రుణాలు ఇవ్వాలి



నిజాంసాగర్(జుక్కల్): అసైన్డ్ భూములకు సంబంధించి ధరణి కొత్త పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న రైతులకు సహకార బ్యాంకులు పంట రుణాలివ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ప్రజా పండరి డిమాండ్ చేశారు. శుక్రవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని సహకార బ్యాంకు వద్ద స్థానిక రైతులతో కలిసి బ్యాంకు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం రుణ మాఫీ చేసిన అసైన్డ్ భూములకు సహకార బ్యాంకులు తిరిగి పంట రుణాలివ్వాలన్నారు. సహకార బ్యాంకులు అనుసరిస్తున్న మొండి వైఖరిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సంబంధిత మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

తండా రోడ్లను పూర్తిచేయాలి



రామారెడ్డి : మండలంలోని గొడుగుమర్రి తండా పంచాయతీ, మొండివీరన్నపల్లి తండా రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ శుక్రవారం అన్నారం గ్రామానికి వచ్చిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తండా వాసులు కలిశారు. వర్షాకాలంలో మట్టి రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెకంటరమణరెడ్డి కాంట్రాక్టర్లతో మాట్లాడి రోడ్డు పనులను పూర్తి చేయిస్తామని తండా వాసులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తండా మాజీ సర్పంచ్ శావంత, పరమేష్, తండా ప్రజలు పాల్గొన్నారు. అన్నారం గ్రామంలో సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శుక్రవారం లబ్ధిదారులకు రైతు వేదికలో అందజేశారు.

యువత స్వయం ఉపాధిలో రాణించాలి



బాన్సువాడ రూరల్ : యువత స్వయం ఉపాధిలో రాణించాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. శుక్రవారం ఆయన తాడ్కోల్‌లో యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయికుమార్ ఏర్పాటు చేసిన కిరాణా స్టోర్‌ను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్తులు ఆయనను సన్మానించారు. బాన్సువాడ, తాడ్కోల్ సొసైటీ చైర్మన్లు ఎర్వల కృష్ణారెడ్డి, గంగుల గంగారాం తదితరులున్నారు.

కురుమ సంఘం కార్యవర్గం ఎన్నిక



బాన్సువాడ రూరల్ : బాన్సువాడ డివిజన్ కేంద్రంలో శు క్రవారం కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడి గా ఒగ్గు గంగారాం, ఉపాధ్యక్షులుగా ఉప్పరిగారి సాయిగొండ, ప్రధాన కార్యదర్శిగా ఏడిగి మల్లయ్య, కోశాధికారిగా పరుగొండ, సాయిలును ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా పెద్ద సంగయ్య, గంగాధర్, హన్మాండ్లు, మల్లేష్, రమేష్‌ను ఎన్నుకున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షులు బీరు గొండ, గంగారాం, నర్సుగొండ తెలిపారు.

కేటీఆర్ క్షమాపణ చెప్పాలి



మద్నూర్(జుక్కల్) : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ మహిళలను కించపర్చే విధంగా మాట్లాడారని వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు మద్నూర్‌లో రాస్తారోకో చేశారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో పాత జాతీయ రహదారిపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేసి కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సాయిలు, నాయకులు ప్రజ్ఞకుమార్, హన్మాండ్లు స్వామి తదితరులున్నారు.

ఆదర్శప్రాయుడు దొడ్డి కొమురయ్య



దోమకొండ : దొడ్డి కొమురయ్య అందరికీ అదర్శప్రాయుడని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అంచనూరు గ్రామం దొడ్డి కొమరయ్య విగ్రహంను ఆవిష్కరించి మాట్లాడారు. అంచనూరు కురుమ కులస్తుల ఆహ్వానం మేరకు ఆయన విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మద్దూరి భూపాల్‌రెడ్డి, రవీందరెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

భిక్కనూరు : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సమాచార హక్కు చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ తన సొంత డబ్బులతో శుక్రవారం స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేశారు. త్వరలోనే రెండు ఎలక్ట్రికల్ పోల్స్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తానన్నారు.



సంక్షిప్తం

స్వచ్ఛ క్యాంపస్‌గా తీర్చిదిద్దాలి



భిక్కనూరు : సౌత్ క్యాంపస్‌ను స్వచ్ఛ క్యాంపస్‌గా తీర్చిదిద్దాలని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ విశ్వవిద్యాలయం బీటీఎస్ చౌరస్తా వద్ద దక్షిణ ప్రాంగణంలో ఏకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేశారు. వీటిని ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు డస్ట్‌బిన్‌లను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ బాబు, డాక్టర్ అంజయ్య, డాక్టర్ హరిత, హాస్టల్ వార్డెన్, డాక్టర్ యాలాద్రి, డాక్టర్ నారాయణ హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత, డాక్టర్ సరిత, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి తదితరులున్నారు.

రాజీనామా చేయించి గెలిపించుకోవాలి



బాన్సువాడ రూరల్ : బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలుపొందిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకున్న నాయకులు ఆయనతో రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లో గెలిపించుకోవాలని బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ జుబేర్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. బాన్సువాడ కాంగ్రెస్ పార్టీలో గ్రూప్‌లకు కొదువ లేదని ఎద్దేవా చేశారు. నాయకులు మోచీ గణేష్, చాకలి మహేష్, ఆరీఫ్, గంగారాం , తదితరులు ఉన్నారు.

నేడు ఆర్‌ఎస్‌ఎస్ రక్షాబంధన్

కామారెడ్డి అర్బన్ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) కామారెడ్డి నగరశాఖ ఆధ్వర్యంలో ఈనెల 17న శనివారం ఉదయం 7గంటలకు స్థానిక ప్రియా ఏషియన్ డీలక్స్ థియేటర్‌లో రక్షాబంధన్ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు నగర సంచాలక్ కొమిరెడ్డి స్వామి తెలిపారు. ప్రాంత గోసేవ ప్రముఖ్ వెంకటనివాస్ ప్రధాన వక్తగా పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

మొబైల్ అప్పగింత

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : పోగొట్టుకున్న మొబైల్‌ను సీఈఐఆర్ అప్లికేషన్‌ద్వారా వెతికి ఫిర్యాదుదారుడికి అప్పజెప్పినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మండంలోని ఎర్రాపహాడ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్యకార్యకర్త జూలై 9న తన ఫోన్ పోగొట్టుకోగా సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను తిరిగి అప్పజెప్పినట్లు పేర్కొన్నారు. ఫోన్ మిస్సయితే పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899